


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

మంగళవారం| 10 ఫిబ్రవరి 2026

పేజీలు 8


# అడుగులన్నీ శ్రీగిరి వైపు..

### శివనామస్మరణతో మారుమ్రోగిన

## నల్లమల గిరులు




నల్లమలలో పాదయాత్రగా వస్తున్న మల్లన్న భక్తులు

2 లో




## పాహిమాం..పాహిమాం

- శ్రీగిరిలో వైభవంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు
- స్వామిఅమ్మవార్లను దర్శించుకుని తరించిన భక్తజనం
- ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శన



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల శోభతో శ్రీగిరి క్షేత్రం ఇల కైలాసాన్ని తలపిస్తోంది.బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం శ్రీ భ్రమరాంబామల్లికార్జున స్వామిఅమ్మవార్లు భృంగివాహనంపై దర్శనమిచ్చారు. భక్తుల శివన్నామస్మరణ, కళాకారుల సందడితో పరమేశ్వరుడి పరమభక్తుడైన భృంగి పులకించిపోయారు.వేలాది మంది భక్తులు భృంగివాహనాధీశులైన స్వామిఅమ్మవార్ల దివ్యమంగ శస్వరూపాన్ని దర్శించి దీవెన లిమ్మని వేడుకున్నారు. ఉత్సవంలో ముందుగా భృంగి వాహనాన్ని వివిధ సుగంధ పుష్పాలతో అలంకరించారు. అలంకార మండపంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను భృంగి వాహనంపై ఉంచి అర్చకులు,వేద పండితులు వేద మంత్రోచ్చారణతో ప్రత్యేక హారతులి చ్చారు.అనంతరం భృంగివాహనాధీశులైన స్వామి అమ్మవార్లను

మిగతా 2లో



## శ్రీశైలంలో శివ స్వాముల ఆగ్రహం..!

- స్వామివారి స్పర్శ దర్శనం ఆలస్యంపై శివ స్వాముల అసహనం
- క్యూలైన్ గేట్ల తాళం పగలగొట్టిన వైనం



రాయితో తాళం పగలగొట్టే ప్రయత్నం చేస్తున్న ఓ శివ స్వామి

2 లో

### ట్రేడ్ లై'సెన్స్'

## అయోమయం?

- పాత పద్ధతిలోనే చెల్లించాలని సాక్షాత్తూ మంత్రి టీజీ సూచించినా అమలు చేయని మున్సిపల్, సచివాలయ అధికారులు
- కొత్త పద్ధతిలోనే చెల్లించాలంటూ ఒత్తిడి చేస్తున్న అధికారులు
- సందిగ్ధంలో వ్యాపారులు




నగరపాలక కార్యాలయం

### రెండు అంగన్వాడీ సెంటర్ స్థలాలు

## ఆక్రమణ

- రాత్రికి రాత్రే దౌర్జన్యంగా పిల్లర్లు వేసిన వైనం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన వైస్ ఎంపీపీ, గ్రామ ప్రజలు

2 లో



దౌర్జన్యంగా ఆక్రమించి పిల్లర్లువేసిన దృశ్యం

### ఉద్యోగుల పాలిట శాపంగా మారిన

## మున్సిపల్ కార్యాలయం బదిలీ

- బదిలీకి కాంట్రాక్ట్ తీసుకున్న వ్యక్తులు, వాహనాలు ఎక్కడ..?

**కర్నూలు (కేఎంసీ), మేజర్ న్యూస్ :** నగరంలోని ఎన్ఆర్ పేటలో ఉన్న నగర పాలక సంస్థ నూతన భవన నిర్మాణంలో ఉండడంతో పాత భవనాన్ని ఖాళీ చేసి తాత్కాలికంగా వెంకట రమణ కాలనీలో కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో

మిగతా 2లో



నూతన నగరపాలక కార్యాలయం

### అభివృద్ధి పనుల్లో

## పురోగతి చూపాలి

-మార్చి నాటికి అన్ని విభాగాల్లో లక్ష్యాలు అధిగమించాలి

-కర్నూలు జిల్లా కలెక్టర్ డా.,ఏ.సిరి



మాట్లాడుతున్న కలెక్టర్ డా.ఏ సిరి

**కర్నూలు, మేజర్న్యూస్ :** వివిధ శాఖలు చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఖచ్చితంగా పురోగతి చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం సిఎం

మిగతా 2లో

సూర్య



# శివనామస్మరణతో మారుమ్రోగిన నల్లమల గిరులు



నల్లమలలో పాదయాత్రగా వస్తున్న మల్లన్న భక్తులు



కైలాస ద్వారం వద్ద భక్తజనం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఓం హరోం హరా..శంభో శంకరా..ఓం నమశివాయ..అంటూ భక్తుల శివనామస్మరణతో నల్లమల గిరులు మారుమోగుతున్నాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీశైల మల్లన్న చెంతకు పాదయాత్రగా భక్తులు భారీగా చేరుకుంటున్నారు.పలు వురు శివస్వాములు,సాధారణ భక్తులు నల్లమల మీదుగా శ్రీగిరికి వస్తున్నారు.ఆత్మకూరు సమీపం లోని వెంకటాపురం నుంచి ప్రారంభమయ్యే పాద యాత్ర గోసాయికట్ట, వీరాంజనేయస్వామి గుడి,నాగలూటి వీరభద్రస్వామి దేవాలయం, దామెర్ల కుంట, పెచ్చెరువు,మఠం బావి, భీమునికొలను, కైలాస ద్వారం చేరుకుంటున్నారు.అక్కడి నుంచి హఠకేశ్వరం,సాక్షిగణపతి మీదుగా శ్రీశైలం చేరుకుని మల్లన్నను దర్శించుకుంటున్నారు. నల్లమలలో ఎత్తైన కొండలు,గుట్టలు,వాగులు, వంకల్లో నడుచుకుంటూ వృద్ధులు, మహిళలు దాదాపు 40 కిలోమీటర్లు పాదయాత్రగా శ్రీశైలం వైపు అడుగులు వేస్తున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మరో వైపు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు తండోపతండాలుగా వాహనాల్లో శ్రీశైలానికి తరలివస్తున్నారు. వేకువజామున్నే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.భక్తుల రద్దీతో ఆలయ క్యూలైన్లు నిండిపోయాయి.భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఉచిత, రూ.200,రూ.500 క్యూలైన్ల ద్వారా భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.అలాగే జ్యోతిర్ముడి కలిగిన శివ స్వాములకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి,నిర్దిష్ట వేళలలో మల్లన్న స్పర్శదర్శనాన్ని కల్పించారు.

# శ్రీశైలంలో శివ స్వాముల ఆగ్రహం..!



గేట్ల పైకి ఎక్కి చొచ్చుకొని వెళ్లే ప్రయత్నం చేస్తున్న శివ స్వాములు



క్యూలైన్లోని శివ స్వాములతో మాట్లాడుతున్న చైర్మన్ రమేష్ నాయుడు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఆలయం వద్ద శివదీక్ష భక్తులు నిరసనకు దిగారు. స్వామివారి స్పర్శ దర్శనానికి ఆలస్యమవుతోందని ఆరోపిస్తూ కొంద రు శివ స్వాములు క్యూలైన్ గేట్ల పైకెక్కి బయటికి దూకారు. మరి కొందరు క్యూలైన్ గేట్ల తాళాన్ని రాయితో పగలగొట్టే ప్రయత్నం చేశారు.ఆలయపరిధిలోని కృష్ణదేవరాయ క్యూలైన్లు విరగ్గొట్టి చొచ్చు కెళ్లారు. కృష్ణదేవరాయ గోపురం నుంచి వందలాదిగా దూసుకురావ డంతో ఒక్కసారిగా ఉద్రికత పరిస్థితి నెలకొంది.పుష్కరిణి వైపు గేట్లు ఎక్కి ఆలయంలోకి వస్తున్నారు. శివదీక్ష భక్తులను కట్టడి చేయలేక ఆలయ భద్రతా సిబ్బంది, పోలీసులు చేతులెత్తేశారు.దీంతో ఈఓకు వ్యతిరేకంగాశివస్వాములు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.పుష్కరిణి వైపు పోలీసు బందోబస్తు,తగిన ఏర్పాట్లను అధికారులు చేయకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి. అనంతరం కొద్దిసేపటికి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమేష్ నాయుడు,ఈవో శ్రీనివాసరావు అక్కడ చేరుకొని పరిస్థితిపై సమీక్షించారు.తదుపరి శివ స్వాములతో మాట్లాడి శాంతింప చేశారు.

# రెండు అంగన్వాడీ సెంటర్ స్థలాలు ఆక్రమణ

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** గోనెగండ్ల మండల పరిధిలోని అలువాల గ్రామంలో గ్రామానికి చెందిన ఒక వ్యక్తి దౌర్జన్యంగా రెండు అంగన్వాడీ సెంటర్లకు కేటాయించిన స్థలంను ఆక్రమించి రాత్రికి రాత్రే సిమె సెంట్పిల్లర్లనువేసినట్లు మండలవైస్ఎంపీపీ వెంకటరామిరెడ్డి, గ్రామ ప్రజలు భాస్కర్రెడ్డి, అశోక్, రంజాన్ లతో పాటు మరో 8 మంది తెలిపారు. అక్రమణకు సంబందించిన విషయంపై సోమవారం గోనెగండ్ల పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ విషయం పై మండల వైస్ఎంపీపీ వెంకటరామిరెడ్డి, గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో 160 సర్వేనెంబర్ లో 25 సెంట్ల పోరంబోకు భూమి ఉంది. ఈ భూమి గ్రామానికి సమీపంలో ఉండటంతో గ్రామస్థులు కొందరు పెడ దిబ్బలు వేసుకున్నారు. అయితే గ్రామస్థులు అభివృద్ధి పనులకు ఇవ్వాలని తలచి చెందారూపంలో నిధులు సేకరించి గుంతలు పూడ్చి వేశారు. అందులో రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్లను నిర్మించారు. మిగత స్థలంలో రెండు అంగన్వాడీ కేంద్రాలను నిర్మించేందుకు గాను స్థలంను తహసీల్దార్, సర్వేయర్ తో స్థల సర్వేను జియోట్యాగ్ ను కూడా గ్రామస్థులు చేయించి హద్దుల కోసం నాపరాతి బం డలు కూడా పాతించారు. అయితే స్థలంకు సమీపంలో ఉన్న ఒక వ్యక్తి అక్కడ ఖాళీగా ఉన్న 8 సెంట్ల స్థలంను రాత్రికి రాత్రే ఆక్రమించి సిమెంట్ పిల్లర్లను వేయించాడు. దీంతో గ్రామస్థులు రెండు అంగన్వాడీ కేంద్రాలకు కేటాయించిన స్థలంను ఆక్రమించిన వ్యక్తి ని విచారించి కేసు నమోదు చేసి న్యాయం చేయాలని పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అలువాల గ్రామసులు సుంకన్న ఓబిలేష్ దివాకర్, మలి నరసింహుడు కురువ బడేసాబ్, గ్రామ పెదలుపాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో పురోగతి చూపాలి

(మొదటి పేజీ తరువాయి)

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చిలో జరిగే కలెక్టర్ల సమావేశం నాటికి అన్ని విభాగాల్లో అభివృద్ధి కనిపించాలని అధికారులను ఆదేశించారు. స్కిల్ డెవలప్మెంట్ బాగుందని, అయితే జాబ్ మేళాల ద్వారా కనీసం 7వేల నుండి 8వేల మందికి ఉపాధి కల్పించే విధంగా లక్ష్యంగా నిర్దేశించుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సమస్యల పరిష్కారంలో పూర్తి స్థాయిలో పురోగతి కనిపించాలన్నారు. సాంఘీక, గిరిజన, మైనార్టీ, బిసి తదితర సంక్షేమ వసతి గృహాల్లో టాయిలెట్లు, తాగునీరు కోసం నిధులు మంజూరు చేస్తామని, వెంటనే ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. వసతి గృహాల్లో మెనూ అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గర్భిణులు, బాలింతలు, 0–6ఏళ్ల పిల్లలకు అందించే సేవలో ప్రజల సానుకూల స్పందన పెరగాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. పెన్షన్ల పంపిణీలో జిల్లా ర్యాంకింగ్ మెరుగు పరచాలన్నారు. వరి సాగును తగ్గించి, ఉద్యానవన పంటలు, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ వ్యవసాయ అనుబంధ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెసి నూరుల్ ఖమర్, హౌసింగ్ పిడి చిరంజీవి, జడ్పి సిఈఓ నాసరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భృంగి వాహనాధీశా..పాహిమాం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామోత్సవాన్ని దేవస్థాన చైర్మన్ రమేష్ నాయుడు,ఈఓ శ్రీనివాసరావు ప్రారంభించారు. పరివార దేవతామూర్తులకు కర్పూర నీరాజనాలు సమర్పించుకుంటూ ఉత్సవాన్ని ఆలయం బయటకు తీసుకొచ్చారు.ఉత్సవం ముందు పలువురు కళాకారుల నృత్యాలు, కోలాటం, నాదస్వరం,చెక్కభజ నలు,రాజభటుల వేషధారణలు, కేరళ చండీమేళం,కొమ్ము కొయ్య నృత్యం,డప్పుల నృత్యాలు,బుట్టబొమ్మలు, నందికొలసేవ భక్తులను అలరించాయి. గ్రామోత్సవం గంగాధర మండపం నుంచి నందిమండపం,బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు శోభాయమానంగా సాగింది.

**శ్రీశైలంలో నేడు..:** బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లు హంస వాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు.అనంతరం గ్రామోత్సవం నిర్వహిస్తారు. విజయవాడ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం అధికారులు స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

# ట్రేడ్ లై'సెన్స్' అయోమయం ?

**కర్నూలు (కేఎంసీ), మేజర్న్యూస్ :** కొత్త ట్రేడ్ లైసెన్స్ల పేరుతో వ్యాపారులపై విధించిన భారాన్ని శానిటేషన్, సచివాలయ సిబ్బంది ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. పెంచిన పెనుభారాన్ని తగ్గించేందుకు మంత్రి టీజీ భరత్ తనవంతు బాధ్యతగా పాత పద్ధతిలోనే వసూలు చేయాలని శనివారం జరిగిన సమావేశంలో మున్సిపల్ సిబ్బందికి చెప్పినా ఆయన మాటను బేఖాతరు చేస్తూ సిబ్బంది ఇష్టానుసారంగా సోమవారం కూడా బలవంతపు వసూళ్లకు పాల్పడడంతో మంత్రి మాట బేఖాతరు చేసినట్లేనని వ్యాపారులు చర్చించుకుంటున్నారు. గత ఏడాది కార్పొరేషన్కు ఆదాయం తగ్గిందని ట్రేడ్ లైసెన్స్లు పెంచుకునేందుకు కౌన్సిల్ సమావేశంలో చేర్చారు. అయితే ఎలాంటి చర్చ జరుగకుండా మేయర్, కమీషనర్ ఇష్టానుసారంగా ఆమోదం తెలిపి వ్యాపారులపై పెనుభారం మోపారు. ఒకపక్క కట్టకపోతే జరిమానాలు వేస్తారన్న భయంతో కొందరు కొత్త ట్రేడ్ లైసెన్స్లను చెల్లించాల్సి వస్తుంది. ఇదే అదనుగా చేసుకున్న హెల్త్, సచివాలయ సిబ్బంది వ్యాపారులపై మరింత ఒత్తిడి తెచ్చి ట్రైడ్ లైసెన్స్లు వసూలు చేస్తున్నారు. దీంతో వ్యాపారులు కొందరు అయోమయంలో ఉండగా, మరికొందరు భయంతో లైసెన్సులు చెల్లిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మంత్రి స్పందించి ఏదో ఒక నిర్ణయం తీసుకుని ప్రకటనను పూర్తి స్థాయిలో విడుదల చేయాలని వ్యాపారులు కోరుతున్నారు.

# వ్యక్తిపై కత్తితో దాడి.. కేసు నమోదు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన దాసరి రామాంజనేయులు కుమారుడు దాసరి మధుసూదన్ అను వ్యక్తిని ఉదయం బెలుం గ్రామం వద్ద ఉండగా బెలుం గ్రామానికి చెందిన మహబూబ్ బాషా అనే వ్యక్తి గతంలో చేసిన వ్యాపారం విషయంలో డబ్బులు ఇవ్వడం లేదని కత్తితో దాడి చేయగా తలపై మరియు చేతికి కూడా రక్తగాయాలు అవడంతో ఈ రోజుపోలీసు స్టేషన్కు వచ్చి ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# శ్రీ కాలభైరవ స్వామికి అష్టమి పూజలు




పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండలం పాత కందుకూరు సమీపంలోని శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో అష్టమి పూజలు వైభవంగా జరిగాయి. అర్చకులు స్వామి వారితో పాటు కాళికాదేవి, మహాశివునికి వేకువజామునే పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ వేడుకల కోసంనంద్యాల,సుద్దపల్లె, జమ్మలమడుగు వంటి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తి నినాదాలతో మారుమోగాయి. ఆళ్లగడ్డ శ్రీరామ దండు భజన సంఘం పుల్లయ్య బృందం చే భజన కార్యక్రమం జరిగింది. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నప్రసాద వితరణ గావించారు.

# ఇన్చార్జి మున్సిపల్ కమీషనర్గా అవుకు ఓబులేసు



అవుకు ఓబులేసు

**ఆత్మకూరు, మేజర్న్యూస్:** ఆత్మకూరు మున్సిపాలిటి ఇన్చార్జి కమీషనర్గా బాధ్యతలు అప్పగిస్తు అవుకు ఓబులేసుకు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారి చేశారు. గతంలో పనిచేసిన మున్సిపల్ కమీషనర్ ఎల్ రమేష్బాబు అవినీతి ఆరోపణలతో ఎసిబికి దొరకడంతో ఎసిబి అధికారులు కేసు నమోదు చేసి సస్పెండ్ చేసిన విషయం అందరికి తెలిసిందే. అయితే పట్టణ అభివృద్ధి, వివిధ కార్యకలాపాలు కుంటు పడకుండా ఉండేందుకు ఆత్మకూరు మున్సిపాలిటిలో అసిస్టెంట్ ఇంజనీర్గా పనిచేస్తున్న అవుకు ఓబులేసునుఆత్మకూరు మున్సిపాలిటి ఇన్చార్జి కమీషనర్గా బాధ్యతలు అప్పగిస్తు అధికారులు ఉత్వర్వులు జారి చేశారు. ఈమేరకు సోమవారం అవుకు ఓబులేసు ఆన్చార్జి కమీషనర్గా బాధ్యతలు చేపట్టారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో స్కానింగ్ కోసం వచ్చిన గర్భిణీ స్త్రీలకు ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్ సహకారంతో సోమవారం గర్భిణీ స్త్రీలకు డాక్టర్ కల్పన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు, గర్భిణీ స్త్రీలకు ప్రతి నెల 9వ తేదిన పౌష్టికాహారం అందిస్తున్నారన్నారు. భోజన సదుపాయం కావాలంటే పట్టణంలోకి రెండు కి.మీ., ప్రయాణం చేయాల్సి ఉందన్నారు. వారి ఇబ్బందులను తెలుసుకున్న ఎమ్మెల్యే కె.ఈ శ్యాం కుమార్ భోజన సదుపాయం ఏర్పాటు చేశారన్నారు.

## మాండ్రా సేవాదల్ ఆధ్వర్యంలో పాదయాత్రికులకు అన్నదానం



**పాములపాడు మేజర్ న్యూస్:** ఎర్రగూడూరు జంబుల్లమ్మ దేవాలయం సమీపంలో శ్రీశైలం వెళ్లే పాదయాత్రికులు, భక్తుల సౌకర్యార్థం మాండ్రా సేవదల్ భావన రాము ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలానికి వెళ్తున్న శివ భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా ఐదు రోజుల పాటు నిరంతరంగా అన్నదాన సేవ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గత ఏడాది విజయవంతంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఈ రెండో సంవత్సరం కూడా భక్తులకు యధావిధిగా అన్నదానం కార్యక్రమం చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమ భావన వినోద్, సంజన్న, నియాజ్, రామకృష్ణ, నాగశ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## జనాల గూడెం బాధితులకు అండగా ఉంటాం

**- బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ - పీవీ రావు మాల మహానాడు వెంకటేష్ బృందం**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** గత నెలలో అగ్రవర్ణాల కుట్రలో భాగంగా అక్రమంగా అరెస్టు చేసి జానాల గూడెం బాధితులను రిమాండ్‌కు పంపించడం జరిగిందని ఆయా కుటుంబాల బాధితులకు అండగా ఉంటామని పీవీ రావు మాల మహానాడు కమిటీ అధ్యక్షులు డాక్టర్ దాసరి వెంకటేష్ తెలిపారు. సోమవారం కొత్తపల్లి మండల పరిధిలోని ఎర్రమఠం మజారా గ్రామమైన జానాల గూడెం బాధితులను పీవీ రావు మాల మహానాడు కమిటీ డాక్టర్ దాసరి వెంకటేష్ బృందం కలిశారు. జనాల గూడెం బాధితులకు కొంతమంది దాతల సహకారంతో నిత్యవసర సరుకులు మరియు కూరగాయలు తదితర సామాగ్రిని పివి రావు మాల మహానాడు కమిటీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాల గూడెం బాధితులకు అండగా ఉంటామని భరోసా కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాములపాడు, మిడుతూరు ,జూపాడుబంగ్లా మండలాల మాల మహానాడు నాయకులు అబ్రహం,కలబండి చిన్న అంకన్న, కలబండి నాగరాజు, దేవ,నాగరాజు మాధవరం రంగస్వామి, రంగయ్య, మలిరెడ్డి రవికుమార్. మధు,అరేరాజు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి మఠం మఠాధిపతిగా వెంకటాద్రి స్వామి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** కందిమల్లాయపల్లి బ్రహ్మంగారిమఠం జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ఎనిమిదవ తరం 12వ మఠాధిపతిగా వీర భోగ వసంత వెంకటాద్రి స్వామిఈనెల 26వ తారీకు ఫాల్గుణ శుద్ధ ఏకాదశి రోజున మధ్యాహ్నం 12:10 గంటలకు పట్టాభిషేక మహోత్సవము జరుపుటకు మఠం ఆస్థాన సిద్ధాంతులు నిర్ణయించడం జరిగిందని ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని విశ్వకర్మ రామాచారి ఒక ప్రకటనలో సోమవారంకోరారు.భగవత్ భక్తులు, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారి మరియు శ్రీ పరమేశ్వరి స్వరూపిణి జగన్మాత ఈశ్వరి మహాదేవి అమ్మవారి భక్తులు సంఘ నాయకులు స్వామి వారి పట్టాభిషేక కార్యక్రమాన్ని తిలకించాలని రామాచారి విశ్వకర్మ కోరారు.

## ఐచర్‌ను ఢీ కొన్న కారు..బాలుడు మృతి



ప్రమాదంలో నుజ్జునుజ్జైన కారు,



మృతి చెందిన బాలుడు శశాంక్

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** హైదరాబాద్ నుండి అనంతపురంకు వెళ్తున్న కారు ఐచర్‌ను ఢీ కొట్టిన ప్రమాదంలో బాలుడు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే ఏపి30జిపి7854 అనే నెంబర్ గల కారు ఏపి39డబ్ల్యుసి 9409 అనే ఐచర్ వాహనాన్ని మండల పరిధిలోని 44వ నెంబర్ జాతీయ రహదారిపై గల వెంగళాంపల్లె చెరువు సమీపంలో ఢీ కొంది. పని నిమిత్తం అనంతపురంకు చెందిన ధనుంజయ కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి తిరిగి వస్తుండగా వెంగళాంపల్లె వద్ద ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ధనుంజయ భార్య చంద్రకళ, ధనుంజయ సోదరి యమున. యమున కుమార్తె లాస్యశ్రీకి తీవ్రగాయాలు కాగా, యమునా కుమారుడు శశాంక్ అక్కడే మృతి చెందాడు. ప్యాపిలి ఎస్సై నాగార్జున సంఘటన స్థలానికి చేరుకొని మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ధనుంజయ సోదరి యమున ఫిర్యాదు మేరకు ఎస్సై నాగార్జున కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తెగుళ్ల నియంత్రణకు కళ్లెం వేసేందుకే టకాయ్

**ఎమ్మిగనూరు టౌన్,మేజర్ న్యూస్ :**

పంటల్లో సవాళ్లను పరిష్కరించే పంటరక్షణ మార్గాలను అందించడం కోసం టకాయ్ ని విడుదల చేయడం జరిగిందని గోద్రెజ్ ఆగ్రోవేట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ ఎన్ కే రాజవేలు వరి పంటలో వేగవంతంగా వ్యాపిస్తున్న తెగుళ్ల నియంత్రణ, సుదీర్ఘ కాలం పాటు ఉండే ప్రభావం, మెరుగైన పంట ఆరోగ్యాన్ని కోరుకో వాలంటే టకాయ్ తో వినియోగించి కళ్లెం వేయవచ్చని గోద్రెజ్ ఆగ్రోవేట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ ఎన్ కే రాజవేలు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన పంట కోసం సైక్లోప్రిన్ సాంకేతికతతో ఇది పనిచేస్తుందన్నారు. వరి పంటలో ప్రధాన చేగుల్లో పురుగులు ఆహారం తీసుకోకుండా తక్షణం అడ్డుకోవడంతోపాటు సుదీర్ఘకాలం తెగుళ్లను అదుపులో ఉంచేందుకు ఉపకరిస్తుందని అన్నారు. ఈ విధానం తెగుళ్ల ఉధృతిని తగ్గించి, రైతుల పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవడంలోనూ స్థిరమైన నాణ్యమైన దిగుబడులను సాధించుటలో ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు.

## మంత్రిగారూ న్యాయం చేయండి..పిఆర్‌టియు నాయకులు




పిల్లలతో పిఆర్‌టియు నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఉపాధ్యాయ వృత్తిలో ప్రభుత్వ పంచాయతీరాజ్ అనే వివక్షనురూపుమాపి ఉపాధ్యాయులందరికి పదోన్నతుల్లో సమాన అవకాశాలు కల్పించాలని పిఆర్‌టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కరుణానిధి మూర్తి, జిల్లా అధ్యక్షులు ఎస్‌వి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అనాథ పిల్లలకు స్థానిక ఆర్ఫన్ హోంలో పుస్తకాలు, పెన్నులు, పండ్లు, బిస్కెట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ ఉపాధ్యాయుల హక్కుల కోసం పుట్టి అహర్నిషలు వారి సంక్షేమం కోసం పిఆర్‌టియు పోరాడి ఎన్నో సౌకర్యాలు సాధించిందన్నారు. నేడు 95శాతం ఉన్న పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులను కాదని 5శాతం ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు కొమ్ము కాచే రీతిలో ప్రభుత్వ చర్యలు ఉంటాయని దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఏవిధంగా అయితే పంచాయతీ రాజ్ ఉద్యోగులకు 30ఏళ్ల నుండి లేని సౌకర్యాలను, అవకాశాలను కల్పిస్తున్న పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ వివక్షతో పదోన్నతులు కల్పిస్తున్నారన్నారు. వెనుకబడిపోతున్న పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు కూడా న్యాయం చేసే విధంగా చూడాలని 5శాతం ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తూ పోతే క్షేత్రస్థాయి నుంచి తాము ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. పదోన్నతుల్లో ఉమ్మడి సీనియార్టీతో అవకాశాలు కల్పించి ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవిప్రకాష్, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ కెవి రమణయ్య, గౌరవ అధ్యక్షులు గోపాల్, మల్లయ్య, బాబూరావు, ఆదినారాయణరెడ్డి, లక్ష్మినారాయణ, వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాస్పత్రిలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ

**-బీసీ ఇందిరా రెడ్డి ఆదేశాలతో 100 మంది తల్లులకు సొంత నిధులతో ఉచిత పోషకాహారం**



**బనగానపల్లె,మేజర్ న్యూస్ :** రాష్ట్ర రోడ్లు , భవనాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి సతీమణి, శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి ఆదేశాల మేరకు బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో 100 మంది గర్భిణీ స్త్రీలకు అవసరమైన పౌష్టికాహారాన్ని శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి కార్యాలయం ద్వారా పంపిణీ చేశారు. పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో, శారీరక–మానసిక వికాసంతో ఎదగాలంటే గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని రాష్ట్ర రోడ్లు , భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి, శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి అన్నారు.పోషకాహార లోపం కారణంగా గర్భిణీ స్త్రీలు రక్తహీనత వంటి సమస్యలకు గురై, ప్రసవ సమయంలో అనేక సంక్లిష్టతలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, తల్లీ –బిడ్డల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నట్లు ఆమె తెలిపారు. గర్భిణీ స్త్రీలకు సరైన పోషకాహా రంపై అవగాహన కల్పించడం, వారికి అవసరమైన పోషకాలు అందించడం ద్వారా మాత్రమే ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించవచ్చని ఆమె పేర్కొన్నారు. ప్రతి నెల 9వ తేదీన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సొంత నిధులతో గర్భిణీ స్త్రీలకు ఉచితంగా పౌష్టికాహారం పంపిణీ చేయడం ఒక సదాచారంగా కొనసాగుతూ వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లులకు ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు, పుట్టబోయే శిశువుల శారీరక ఎదుగుదల మరింత బలపడుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో నేడు గర్భిణి స్త్రీలకు అవసరమైన పౌష్టికాహారాన్ని అందించినట్లు తెలిపారు.తల్లీ–బిడ్డల ఆరోగ్యమే సమాజ భవిష్యత్తు అన్న సంకల్పంతో చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు ప్రజారోగ్య రంగంలో ఆదర్శంగా నిలుస్తున్నాయని ఈ సందర్భంగా స్థానికులు అభినందనలు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు పెరుగుతున్న ఆదరణ



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మండలంలో రోజు రోజుకు ఆదరణ పెరిగుతుంది.మండలంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,ప్రకృతి వ్యవసాయంపై రైతులకు,ప్రజలకు అవగాహనా కల్పిస్తూ ప్రత్యేకంగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ కూరగాయలు,ఆకుకూరలు పండిస్తూ పండించిన ప్రకృతి వ్యవసాయ ఉత్పతులను ప్రతి సోమవారం మండల అధికారుల సమక్షంలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసి ఈసందర్భంగా కూరగాయలను, ఆకుకూరలను అధికారులకు, రైతుసోదరులకు, ప్రజలకు తక్కువ ధరకు అందిస్తూ అదే విదంగా అవగాహనా కల్పిస్తూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎంతగానో శ్రామిస్తున్నారు. ప్రజల ఆరోగ్యంమే కాకుండా భూమి సారవంతం చేసి భూమిలో పోషక పదార్ధాలను కాపాడి రాబోయే తరాలకు ఆరోగ్యవంతైనా సారవంతమైన నెలలను అందించడంతోపాటు వ్యవసాయంలో రసాయన పదార్ధాలు వాడకుండా,రైతు సోదరులకు తక్కువ ఖర్చుతో కూడిన లాభసాటి వ్యవసాయం చేయించడమే ప్రధాన లక్ష్యమని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తెలిపారు. అందులో భాగంగా సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు చేసి కూరగాయలు, ఆకుకూరలను అమ్ముతు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రజలకు,రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహనా కల్పిస్తున్నారు.

## ఉద్యోగుల పాలిట శాపంగా మారిన మున్సిపల్ కార్యాలయం బదిలీ

(మొదటి పేజీ తరువాయి)



పాత కార్యాలయంలో కుప్పగా పడివున్న రికార్డులు



కొత్త కార్యాలయంలోకి సామాగ్రిని తీసుకెళ్తున్న ఉద్యోగి

ఉద్యోగులకు శాపంగా మారింది. కార్యాలయ మార్పు కోసం రూ. లక్షలు వెచ్చించి కాంట్రాక్టర్‌కు అప్పచెప్పడం జరిగిందని అయితే కేవలం రెండు వాహనాలు పెట్టి 10మంది వర్కర్లతో కార్యాలయంలో ఉన్న సామాగ్రిని, రికార్డులను తరలిస్తున్నారు. రూ. లక్షలు తీసుకున్న కాంట్రాక్టర్ మాత్రం తనకేమీ పట్టనట్లు కార్పొరేషన్ ట్రాక్టర్లను, సిబ్బందిని వాడుకుని రికార్డులు, సామాగ్రిని బదిలీ చేయిస్తున్నాడు. గత మూడురోజులుగా కార్యాలయ బదిలీలో నిమగ్నమైన ఉద్యోగులు ఇటు ప్రజలకు సేవలు అందించలేక ఇబ్బంది పడుతున్నారు. ఇంకా మూడు రోజులైన పాత కార్యాలయం ఖాళీ చేసే ప్రక్రియ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన కార్యాలయంలో ఉద్యోగులు తమ సామాగ్రి, రికార్డులను వారే సర్దుకోవడంతో ప్రజా సేవలు నిలిచిపోయాయి. ఉద్యోగులు మాత్రం ఇదేమి ఖర్మ అని లక్షల రూపాయలు కాంట్రాక్టర్‌కు అప్పచెప్పినా తామే పని చేసుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. ఇదేకాక కొత్త కార్యాలయంలో పనులు జరగడం లేదని అధికారుల నుండి ఒత్తిడి రావడంతో ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే పాత కార్యాలయం దగ్గరకు పన్నులు కట్టేందుకు వచ్చిన వారికి సమాధానం చెప్పే వారు కూడా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంతమందికి కొత్త కార్యాలయం ఎక్కడ పెట్టారో కూడా తెలియకపోవడంతో అధికారులపై మండిపడుతున్నారు.




మున్సిపల్ వాహనాల్లో రికార్డులు తరలిస్తున్న దృశ్యం



## రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన నెరవాటి స్కూల్ విద్యార్థిని

-లక్ష్మీ గీతికను అభినందించిన నెరవాటి స్కూల్ యాజమాన్యం




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని ఏ.లక్ష్మీ గీతిక రాష్ట్రస్థాయి చదరంగ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 8వ తేదీన నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ఆమె అద్భుత ప్రతిభ కనబరిచారు.నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కాలేజ్ ఆవరణలో గల వివేకానంద ఆడిటోరియంలో ఈ పోటీలు జరిగాయి. జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో, లక్ష్మీ గీతిక తన వ్యూహాలతో ప్రత్యర్థులను చిత్తు చేసి జిల్లా స్థాయిలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.జిల్లా స్థాయిలో సాధించిన ఈ విజయంతో గీతిక త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ నెరవాటి రోహిత్, ఛైర్మన్ ఆనందగుప్తా, మరియు ప్రిన్సిపాల్ మొమీన్ ఫరాయతుల్లా విద్యార్థిని గీతికను సత్కరించి అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయం సాధించి పాఠశాల కీర్తిని దశదిశలా చాటాలని వారు ఆకాంక్షించారు.

# నా జీవితం ప్రజా సేవకు అంకితం

:- ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తెర్నేకల్ సురేందర్ రెడ్డి


కేక్‌కట్ చేస్తున్న తెర్నేకల్ సురేందర్ రెడ్డి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నా జీవితం ప్రజా సేవకు అంకితమని వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన జన్మదినం పురస్కరించుకుని ఏడుకొండల వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం తిరుపతి గెస్ట్‌హౌస్‌లో కేక్ కట్ చేసి ఆలూరు నియోజకవర్గ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెర్నేకల్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తన జీవితం ప్రజాసేవకే అంకితమని ఏ కష్టం వచ్చినా ప్రజలకు అండగా ఉంటానని, సుఖాలు, హోదాలు, పదవులు వీటన్నింటికన్నా ఎన్ని కష్టాలు వచ్చినా ఇచ్చిన మాట మీద నిలబడడం అలాగే ప్రజలకు తోడుగా ఉండడం తన ధ్యేయమన్నారు. ఏదిఏమైనా మాట తప్పని మడమ తిప్పని మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అడుగుజాడల్లో అడుగునై ఆయన వెంట నడుస్తానన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా జగనన్నను సిఎం చేసే వరకు జనంతో కలిసి పని చేస్తానని ఆయన తెలిపారు. ఆలూరు నియోజకవర్గ వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ హుండీ లెక్కింపు



**బనగానపల్లె,మేజర్ న్యూస్ :** బనగానపల్లె నియోజకవర్గంలోనినందవరంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవతా దేవస్థానంలో సోమవారం హుండీ లెక్కింపు నిర్వహించినట్లు అసిస్టెంట్ కమిషనర్ / కార్యనిర్వహణాధికారి ఎన్. శ్రీనివాస రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపు చేయగారూ. 20,90,846లు, హుండీల ద్వారా వచ్చిన బంగారు వస్తువులు తూకం 17 గ్రాములు, వెండి వస్తువులు 560 గ్రాములు వచ్చినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ / కార్య నిర్వహణాధికారి ఎన్. శ్రీనివాస రెడ్డి, దేవాదాయ శాఖ తనిఖీ అధికారి హరిశ్చంద్ర రెడ్డి , ఆలయ ఛైర్మన్ పి. రామసేతు నాగార్జున రెడ్డి ,ఆలయ సిబ్బంది, నందవరం గ్రామీణ బ్యాంక్ క్యాషియర్లు జి. రామ లింగేశ్వరుడు జి. హుస్సేన్ బాబు,వ నంద్యాల బాలాజీ సేవ సమితి సంఘం వారు పాల్గొన్నారు.

## పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** పదిలో వందశాతం ఉతిర్ణత సాధించాలని అందుకు పాఠశాల అధ్యాపకులు ప్రత్యేక ప్రణాళిక అమలు పరచాలని మండల విద్యాధికారి-2 ఆదాంబాష సూచించారు.సోమవారం సి.బెళగల్ మండల గురుకుల పాఠశాల బాలుర వసతి గృహాన్ని మండల విద్యాధికారి-2 ఆదాంబాష పరిశీలించి తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించి అధ్యాపకులు బోధి.స్తున్నా విద్యా బోధన,సిలబస్ పై అరా తీశారు.అనంతరం పరీక్షలకు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని సూచించారు.అందులో భాగంగా మధ్యాహన భోజనం పరిశీలించి నాణ్యమైన భోజనంమెనూప్రకారం అందించాలని సూచించారు,వందరోజుల యాక్షన్ ప్లాన్ అమలుపై ప్రత్యేక శ్రద్ద వహించి, వెనకడిన విద్యార్థుల పై ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలనీ, వందశాతం ఉతిర్ణత సాధించాలని పాఠశాల ప్రిన్సిపాల్ చింతలయ్య ను విద్యాధికారి-2ఆదాంబాష అదేదించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాలలో సోమవారం 1994-95 సంవత్సంలో 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక జరిగింది. పూర్వ విద్యార్థులు అందరు ఒక వేదికపై చేరి పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆటపాటలతో సంతోషాన్ని పంచుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా అప్పట్లో చదువు చెప్పిన ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోపిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి, సుబ్రమణ్యం, సుధీర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటల పై అడవి పందుల దాడులు

- లబోదిబో మంటున్న రైతులు
- పంటలను పరిశీలించిన అటవీశాఖ అధికారులు



**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తిప్పనూరు గ్రామం రైతులు సాగుచేసుకున్న మొక్కజొన్న పంటలపై గత పది రోజులుగా అడవి పందులు దాడు చేస్తు పంటను నాశనం చేస్తున్నాయి. రాత్రి పూట అడవి పందులు గుంపుగా రావడంతో రైతులు వాటని అడ్డుకోలేక పోతున్నారు. ఇప్పటి వరకు దాదాపు 15 మంది రైతుల మొక్కజొన్న, వేరుశనగ పంటలపై అడవి పందులు దాడి చేసి పంటను నాశనం చేశాయి. అందులో బాగంగా ఆదివారం రాత్రి గ్రామానికి చెందిన మద్దిలేటి, లింగన్న, శ్రీరాములు, హనుమంతులకు చెందిన మొక్కజొన్న పంటలపై పందులు దాడి చేసి పంటను నాశనం చేశాయి. మద్దిలేటికి చెందిన నాలుగు ఎకరాల మొక్కజొన్న పంటను ధ్వసం చేశాయి. దాదాపు రూ.40వేలు పెట్టు బడి పెట్టినట్లు రైతువాపోతున్నాడు. రైతుల ఫిర్యాదును అందుకున్న జల్లా అటవీశాఖ అధికారులు, బాలకృషణ, భాస్కర్, వ్యవసాయశాఖ అధికారులు విష్ణు, సోమవారం పరిశీలించారు. ఎవరి పొలం లో ఎంత నష్టం జరిగిందని నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు. అధికారుల వెంట పంట నష్టపోయిన రైతులు ఉన్నారు.

# జాతీయ స్థాయి చిత్ర కళా పోటీల్లో ఆదోని ఆణిముత్యం


చిత్రాన్ని వీక్షిస్తున్న సాహితీవేత్తలు

**ఆదోని, మేజర్ న్యూస్ :** క్రియేటివ్ హార్ట్స్ వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6,7,8వ తేదిల్లో హైద్రాబాద్‌లోని నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలలో నిర్వహించిన జాతీయ స్థాయి చిత్ర కళా పోటీలు, ప్రదర్శనలో ఆదోని వాసి ప్రముఖ చిత్రకారుడు కీర మెరిశాడు. ఈ ప్రదర్శన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళా విలువలు అనే కంసెప్ట్‌తో జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల నుండి చిత్రించిన పలువురు చిత్రకారుల చిత్రాలను ప్రదర్శించడం జరిగింది. ఆదోని పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు, నెహ్రూమెమోరియల్ ఉన్నత పాఠశాల డ్రాయింగ్ ఉపాధ్యాయుడు కీర వేసిన చిత్రం ఎన్నికై పదర్శించబడింది. ఈ సందర్భంగా డ్రాయింగ్ ఉపాధ్యాయుడు కీర మాట్లాడుతూ, జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, తమిళనాడు, వెస్ట్ బెంగాల్, మహారాష్ట్ర, ఒరిస్సా తదితర రాష్ట్రాల నుండి దాదాపు 350మంది మహా చిత్రకారులు పాల్గొనగా, అందులో 40చిత్రాలు చిత్రకళా ప్రదర్శనకు ఎంపిక చేయడం, అందులో నేను వేసిన జల్లికట్టు చిత్రం ఎన్నికకావడం చాలా సంతోషాన్నిచ్చిందన్నారు. 3వ రోజు సోమవారం ముఖ్యఅతిధులు సాహితీవేత్త, రచయిత బ్రహ్మశ్రీ పురాణపండ శ్రీనివాస్, ఏపి సృజనాత్మక, సాంస్కృతి కమీషన్ ఛైర్మన్ తేజస్వీ పొడగటి, దక్షిణకాళి చిత్రం హీరో సుబ్బు చంద్రగిరి, కవి సుబ్బు ఆర్.వి. ప్రముఖ చిత్రకారులు చిత్ర కళాబ్రహ్మ శేషబ్రహ్మం, చిత్రకళాతపస్వీ శివప్రసాద్ దాకోజి చేతులమీదుగా నాకు గోల్డన్ స్ట్రోకో అవార్డుతో సన్మానించారన్నారు. అంతటి మహా ఉద్దండుల చేతులమీదుగా అవార్డు తీసుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ చిత్ర కళాపోటీలు, ప్రదర్శన నిర్వహించిన క్రియేటివ్ హార్ట్స్ అకాడమి వ్యవస్థాపకులు ప్రముఖ చిత్రకారులు చిత్ర కళా సార్వభౌమ బిరుదుతో సత్కరించబడిన అంజి అకొండి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాజకీయాలకు దేవుడిని వాడుకోవడం దుర్మార్గపు ఆలోచన

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి


ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** రాజకీయాల కోసం దేవుడిని వాడుకోవడం కూటమి ప్రభుత్వం దుర్మార్గపు ఆలోచన అని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి నాయకులు తిరుమల ప్రసాదం లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు, పంది కొవ్వు, గొడ్డు మాంసం కలిసిందని తప్పుడు ఆరోపణలు చేసి కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీసిన దుర్మార్గపు ఆలోచనలను మానుకోవాలని హెచ్చరించారు. దేశంలోనే ప్రతిష్టాత్మక సంస్థలైన ఎన్ఆర్‌డిఐ, ఎన్‌డిడిమి ల్యాబ్‌లు ఏలాంటి కల్తీ జరగలేదని చెప్పడంతో స్వామి వారి భక్తులు కూటమి నాయకులపై చీదరించుకుంటున్నారన్నారు. ప్రజల దృష్టిలో పూర్తి గా కిందకు పడిపోయిన చంద్రబాబు నాయుడు ఏదోరకంగా తన అబద్దాలను నిజాలను చెప్పడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నాడని, ఇందులోభాగంగా ఇంకా ఎన్ని కుట్రలు చేయాలో అన్ని చేస్తున్నాడని మండిపడ్డారు. ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిన చంద్రబాబు నాయుడు సుప్రీం కోర్టు ఆదేశాలతో జరిగిన ధర్యాప్తు సంస్థల మీద దాడి చేయడం, ప్రశ్నిస్తున్న వైఎస్సార్సిపి నాయకుల మీద దాడులు చేసి ఇళ్లను తగలబెట్టడం దారుణమన్నారు. చంద్ర బాబు ఖచ్చితంగా ప్రజలకు, శ్రీవారి భక్తులకు క్షమాపణలు చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

## గ్రూప్ -2 ఉద్యోగం సాధించిన సుధీర్ కుమార్ కి సన్మానం



**తుగ్గలి ,మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని జి. ఎర్రగుడి గ్రామానికి చెందిన కొండారెడ్డి, లక్ష్మీదేవి దంపతుల కుమారుడు సుధీర్ కుమార్ ఇటీవల గ్రూప్ 2 ఫలితాల్లో (ఏఎస్ఓ) అసిస్టెంట్ సెక్షన్ ఫైనాన్స్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించడం తో సోమవారం సుధీర్ కుమార్ ను వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకుడు శ్రీరంగుడు, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్, టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ బీసీ వెంకటస్వామి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ లు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన సుధీర్ కుమార్ ప్రస్తుతం చిప్పగిరి మండలములో పంచాయతీ సెక్రటరీ గ్రేడ్-3 పనిచేస్తున్నారన్నారు. పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తూ సుధీర్ కుమార్ గ్రూప్ 2 ఫలితాల్లో ఏఎస్ఓ ఫైనాన్స్ ఆఫీసర్గా ఉద్యోగం సాధించడం గ్రామానికి గర్వకారణం అన్నారు. అతడు ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు తమ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదివారు, 8 నుంచి 10వ తరగతి వరకు జొన్నగిరిలోని హై స్కూల్ చదివారన్నారు. ఇంటర్ డిగ్రీ గుత్తిలో చదవడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు తన పై పెట్టుకున్న నమ్మకాన్ని ఏమాత్రం నీరుగార్చకుండా అహర్నిశలు కష్టపడి చదివి ఓ గొప్ప స్థాయికి వెళ్లడం చాలా సంతోషంగా ఉందన్నారు. సుధీర్ కుమార్ మరిన్ని విజయాలు సాధించి మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. వైసీపీ సీనియర్ నాయకుడు దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రామాంజనేయులు, ఎన్జీవో ప్రతినిధి సురేష్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నెరుడుప్పల కు సకాలంలో బడి బస్సు నడపాలి

విద్యార్థులు బస్సు ముందు నిరసన

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** సకాలంలో బడిబస్సును అధికారులు ఏర్పాటు చేయాలనికోరుతూ నెరుడుప్పలగ్రామానికి చెందిన విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు సోమవారం బస్సు ముందు నిరనస తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ నేరుడుప్పల గ్రామం నుంచి దాదాపు 30 మంది విద్యార్థులు మోడల్ స్కూల్, ఇతర పాఠశాలలకు వెలుతున్నారు. ఆలు లత గత కొంతకాలంగా బడిబస్సు పాఠశాల సమయానికి గ్రామానికి రావడం లేదు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బడిబస్సు సకాలంలో రాక పోవడంతో విద్యార్థులు కొందరు బడికి లేట్ అవుతుందని స్కూటర్ల పై లేక ఆటోలలో వెళుతున్నారని తెలిపారు. పాఠశాలకు లేట్ గా వెలితే అబ్సెంట్ వేస్తారని ఏ వాహనం వస్తే ఆ వాహనం నుఆశ్రయిస్తున్నారు.దీనికి అంతటికి కారణం సకాలంలో బస్సురాక పోవడమే ఇప్పటికైన అధికారులు స్పందించి సకాలం లో బస్సును ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఉపాధిపై ప్రభుత్వాల ఉక్కుపాదం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** పేదవాడి సొంత గడ్డపై హక్కును కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నంద్యాల ఎంపిడీఓ కార్యాలయం వద్ద సిపిఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, ఏపీ మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ బడ్జెట్‌ను అమాంతం తగ్గించి, పథకానికి తూట్లు పొడుస్తోందని విమర్శించారు. తాజాగా తెచ్చిన విబిజి రామ్ పథకం కేవలం కూలీల సంఖ్యను తగ్గించేందుకేనని, దీనిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఐ నాయకులు, సూర్యనారాయణ, భాష, రాజశేఖర్, అహమ్మద్ భాష, రైతు సంఘం నాయులు తదితరులు పాల్గొన్నారు.



వినతపత్రం అందజేస్తున్న దృశ్యం

## విబిజి రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** ఉపాధి కూలీలకు నష్టం కలిగించే విబిజి రామ్ జీ చట్టాన్ని రద్దు చేసి, పాత చట్టాన్ని కొనసాగించాలని మండల కార్యదర్శి మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. సోమవారం ఎంపిడిఓ కార్యాలయం దగ్గర పట్టణ కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షతన మండల కార్యదర్శి మహేష్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఏపిఓ శ్రీవిద్యలకు సిపిఐ తరపున వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ గ్రామీణ కష్టజీవులు బతుకులకు ఎంతో మేలు చేసిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి ఒక చారిత్రక సందిగ్ధంలో పడేసిందన్నారు. కొత్త బిల్లులకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటియుసి, హమాలీ సంఘాల నాయకులు శ్రీనివాసులు, రమేష్, రాము, రాఘవేంద్ర, రాజేష్, నాగన్న, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మదీనతుల్ ఉలూం ముక్తబ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాలలోని సలీం నగర్‌లోని సుభాన్ మస్జిద్‌లో గత 10 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మదీనతుల్ ఉలూం ముక్తబ్ వార్షిక సదస్సు వైభవంగా జరిగింది. ముక్తబ్ ప్రధానోపాధ్యాయులు రహంతుల్లా ఖాన్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమానికి ముఫ్తీ ఫరూక్, ముఫ్తీ అయూబ్ సాహెబ్, రహంతుల్లా, సలీంగ నగర్ పీస్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సమీవుల్లా, సెక్రటరీ నూర్, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సుమారు 130 మంది విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. ముక్తబ్ ఉపాధ్యాయులు మౌలానా రిజ్వాన్, హాఫీజ్ అబ్దుల్ జలీల్, సయ్యద్ అజ్మతుల్లా, రహ్మతుల్లా ఖాన్, అబ్దుల్ మతిన్‌లను సలీం నగర్ పీస్ ఫౌండేషన్ సభ్యులు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



వక్తలను సన్మానిస్తున్న దృశ్యం

## వ్యక్తి అనుమానాస్పద మృతి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** తాలుక పోలీస్‌స్టేషన్ పరిధిలోని దేవపాల్ అనే వ్యక్తి హంద్రీనదిలో పడి అనుమానస్పదంగా మృతిచెందినట్లు ఎస్ఐ హనుమంతరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు సోమవారం గార్గేయపురం నుండి పి రుద్రవరం వెళ్లే దారిలో శివపురం, కొత్తూరు గ్రామ సమీపంలో హంద్రీనది మధ్యలో గుర్తుతెలియని శవం పడి ఉందని స్థానికులు ఫిర్యాదు చేశారన్నారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని శవాన్ని పరిశీలించగా మృతుడి పేరు దేవపాల్ అని వయసు దాదాపు 55-60మధ్యలో ఉంటుందని, అయితే దేవపాల్ మృతికి కుటుంబ కలహాలా, హత్య చేసి ఎవరైనా పడేశారా అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించామన్నారు. అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరికి గాయాలు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని హుసేనాపురం గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై నయారా పెట్రోల్ బంక్ దగ్గర సోమవారం గుర్తు తెలియని వాహనం మోటార్ సైకిల్‌ను ఢీకొన్న ఘటన చోటు చేసుకుంది. కర్నూలు వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న కటిక కాసిం తలకు బలమైన రక్తగాయమై తీవ్రంగా గాయపడగా, హుసేనాపురం గ్రామానికి చెందిన వెంకన్నకు కూడా రక్తగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే హైవే అంబులెన్స్‌ను ఏర్పాటు చేసి, పోలీసుల సహకారంతో ఇద్దరినీ చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగా కోలుకోలేక కటికె ఖాసిం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదని, ఘటన ఏ విధంగా జరిగిందనే అంశంపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.



## నూతన కమీషనర్‌గా నయీమ్ అహ్మద్



బాధ్యతలు చేపట్టిన కమిషనర్

**ఆదోని, మేజర్‌న్యూస్:** ఆదోని మున్సిపల్ కమీషనర్‌గా గుంతకల్ నుండి బదిలీపై వచ్చిన నయీమ్ అహ్మద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. నూతన కమీషనర్‌ను కార్యాలయ సిబ్బంది అసిస్టెంట్ కమీషనర్ నాసీర్, సత్యనారాయణ, డిఈ రామ్మూర్తి, చలపతి, గోపినాథ్, రాజశేఖర్, ఏఓ తదితరులు స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమీషనర్ నయీమ్ అహ్మద్ మాట్లాడుతూ, ఆదోని పుర ప్రజలకు మెరుగైన సేవలు అందించి పట్టణప్రజలకు రుణపడి ఉంటానన్నారు. పట్టణ వార్డుల్లో తాగునీరు, శానిటేషన్, వీధిదీపాలు ఇత ర సమస్యలు ఉంటే నేరుగా ప్రజలే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యాలయ సిబ్బంది కూడ విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఆర్థిక వ్యవహార ంలో అధికారులు ఇప్పటివరకు 14,15,16 ఫైనాన్స్ జనరల్ ఫండ్ లాంటి పూర్తి వివరాలను తన ముందు ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అధికారి సందీప్, రెవిన్యూ సెక్షన్ సిబ్బంది, పట్టణ ప్రణాళిక అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణం 7వ వార్డు ఫరూక్ నగర్‌లోని శ్రీ శారదా విద్యాపీఠంలో పేద విద్యార్థులకు నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నోట్ పుస్తకాలు అందజేశారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విద్యాపీఠం ప్రధానాచార్యులు వెంకటకృష్ణయ్యకు ఈ పుస్తకాలను ఫిరోజ్ అందజేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ జనవరి 1న ఇచ్చిన పిలుపు మేరకు ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. బొకేలు వద్దు పుస్తకాలు ముద్దు అనే నినాదంతో నాయకులు, కార్యకర్తలు విశేషంగా స్పందించారని తెలిపారు. వారు అందజేసిన పెన్నులు, పుస్తకాలు, స్కూల్ బాగ్‌లను నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యామ్‌సుందర్ లాల్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి బింగుమళ్ల శ్యామ్‌సుందర్ గుప్తా, 7వ వార్డు ఫరూక్ నగర్ ఇన్‌చార్జ్ కైలాష్, మార్కెట్ యార్డు డైరెక్టర్ అజ్మీర్, పార్టీ నాయకులు, కార్యక ర్తలు, తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలు అందజేస్తున్న ఫిరోజ్

## తైక్వాండోలో శ్రీ చైతన్య విద్యార్థుల సత్తా

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాలలోని శ్రీ రామకృష్ణా డిగ్రీ కళాశాల స్వామి వివేకానంద ఆడిటోరియంలో బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి ఎల్లో బెల్ట్‌ను సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను శ్రీ చైతన్య పాఠశాల ఏజిఎం సురేష్, ఆర్ఐ కోటయ్య చౌదరి, నంద్యాల-2 బ్రాంచ్ ప్రిన్సిపల్ విజయలక్ష్మీలు అభినందించారు. అలాగే డీన్ దస్తగిరి, వైస్ ప్రిన్సిపల్ రాధమ్మ, ఏఓ జునైద్, కరాటే మాస్టర్ నాగేంద్రలు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ఐ కోటయ్య చౌదరి మాట్లాడుతూ క్రీడలువిద్యార్థులలో క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, ఏకాగ్రత పెంపొందిస్తాయని అన్నారు. విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే సమగ్ర అభివృద్ధి సాధ్యమని విద్యార్థులకు సూచించారు.



ప్రతిభ చూపిన విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

## పుసులూరు గ్రామ అభివృద్ధికి మరో మైలు రాయి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మండలం పుసులూరు గ్రామంలోని కోదండ రామాలయం వద్ద నూతన సిసి రోడ్డు నిర్మాణ పనుల భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వంపై ప్రజలకు మంచి నమ్మకం ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామగోపాల్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, సీతారాంరెడ్డి, రవీంద్రా రెడ్డి, ప్రసాద్ రెడ్డి, విజయుడు, శేఖర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న ఫిరోజ్

## జగన్ ప్రభుత్వంలో లడ్డూ కల్తీ

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** గత జగన్ ప్రభుత్వంలో శ్రీవారి లడ్డు కల్తీ జరిగిందని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆరోపించారు. సోమవారం ఎమ్మెల్యే శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కుటుంబ సమేతంగా మంత్రాలయానికి వచ్చారు. ఆయన గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు ఆయనకు శేషవస్త్రం కప్పి ఫలమంత్రాక్షింతలతో ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో సిఐ రామాంజులు, ఎస్.ఐ మల్లికార్జున, సిబ్బంది ఆంజనేయులు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



గుంతకల్లు ఎమ్మెల్యేకు మెమెంటో అందజేస్తున్న మఠం పీఠాధిపతి

## 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి


పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** నగరంలో ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో సిఐటి యు మండల కార్యదర్శి శ్రీధర్ అధ్యక్షతన సమ్మెప్రిపరేటరీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పిం చాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయకుండా రక్షించి కార్మికులకు కనీస వేత నం రూ.26వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధుసూదన్, రా మకృష్ణ,శివకుమార్, హరి, శ్రీరాములు, ఆంజనేయులు, మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు(స్కూటీలు) ఇప్పిస్తామని నమ్మబలికి కొందరు వ్యక్తులు డబ్బులు వసూలు చేస్తున్నారని, అలాంటి వారి మాటలను నమ్మి మోసపోవద్దని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా సహాయ సంచాలకులు రాయిస్ ఫాతిమా సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కేవలం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని, ఇంటర్వ్యూకు హాజరైన అర్హులైన లబ్దిదారులను మాత్రమే జాయింట్ కలెక్టర్ కమిటీ ఆద్వర్యంలో నిబంధనల మేరకు ఎంపిక చేస్తామన్నారు. ఎవరైనా వ్యక్తులు నేరుగా, ఫోన్ ద్వారా కానీ సంప్రదించి వాహనాలు ఇప్పిస్తామని మభ్యపెడితే నమ్మకూడదని సూచించారు. వివరాలకు 08518-277864ను సంప్రదించాలని కోరారు.

## చర్చి నిర్మాణానికి ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం చేస్తున్న వైసీపీ నేత జక్కయ్య

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** సమాజానికి సేవ చేసినప్పుడే మనిషికి విలువ ఉంటుందని వైసీపీ బుదూరు గ్రామ నేత మీనిగి జక్కయ్య పేర్కొన్నారు. మంత్రాలయం మండలపరిధిలోని బుదూరుగ్రామంలో తన స్వగృహంలో ఎమ్మిగనూరు మండలం సోగనూరు గ్రామంలో సిఎస్ఐ సంఘం నిర్మిస్తున్న చర్చి నిర్మాణానికి రూ.20వేలు ఆర్థిక సహాయాన్ని సంఘ పెద్దలు ప్రకాశం, పౌలరాజు,దేవసాయం, దానియేలు,కర్రెన్నలకు సోమవారం అందజేశారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేయడం పట్ల సంఘ పెద్దలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.
సమస్యలు పరిష్కరించాలని వినతి

## కంటి అద్దాలు పంపిణీ



పంపిణీ చేస్తున్న దృశ్యం

**చాగలమర్రి, మేజర్ న్యూస్:** చాగలమ ర్రి పట్టణంలోని వివిధ పాఠశాలలో విద్యార్థులకు సోమవారం కంటి అద్దాలు పంపిణీ చేశారు. గతంలో వివిధ పాఠశాలలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు పోషకాహార లోపం కారణంగానే పిల్లలకు కంటిచూపులో సమస్యలు ఏర్పడ్డాయని గుర్తించారు. ఈ మేరకు నేత్రవైద్య సహాయకులు రమేష్ అర్హులైన స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 50మంది బాలికల ఉన్నత పాఠశాలలో 27మంది కస్తూరిబాగాంధీ గురుకుల పాఠశాలలో 18మంది విద్యార్థులకు ఆయా పాఠశాల హెచ్.ఎంల చేతులమీదుగా ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జీవయ్య, శివలక్ష్మి, స్వప్న, హెల్త్ అసిస్టెంట్ మనోహర్, పి.డి శ్రీనాథ్ రెడ్డి, టీడీపీ నాయకులు నాగరాజు, కుమార్, సాయి, ఎ.ఎన్.ఎం వెంకటలక్ష్మి, గార్లెట్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి పర్యటనలతో సమస్యల గుర్తింపు

◆ కమిషనర్ పి విశ్వనాథ్

**కర్నూలు (కేఎంసీ), మేజర్‌న్యూస్** నగరపాలక అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడే ప్రజా సమస్యలను సకాలంలో గుర్తించవచ్చని నగరపాలక కమిషనర్ పి విశ్వనాథ్ పేర్కొన్నారు. నగర పరిధిలోని 34వ వార్డు నిర్మల్ నగర్‌లో సోమవారం ఆయన వివిధ కాలనీల్లో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యాన వనాల కోసం కేటాయించిన స్థలాలు అన్యాక్రాంతం కాకుండా సంబంధిత విభాగాలు, శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పరిరక్షించాలని సూచించారు. డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైప్‌లైన్లు ఉండకూడదని, ఎట్టి పరిస్థితుల్లోనూ నీటి కలుషితానికి అవకాశం కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇలాంటి సమస్యలు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడే బయటపడతాయని, సంబంధిత అధికారులు ప్రతిరోజు ఉదయం కాలనీల్లో పర్యటించాలని ఆదేశించారు. 4వ పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురు రహదారిలో డ్రైనేజీ కాలువ అధ్వాన్నంగా ఉండటంపై కమీషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం తగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డా. నాగ ప్రసాద్, డిసిపి వెంకట రమణ, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ కృష్ణలత, పట్టన ప్రణాళిక అధికారి అంజాద్ బాష, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.


డ్రైనేజీ కాలువను పరిశీలిస్తున్న కమిషనర్ విశ్వనాథ్

## విదేశాల్లో వెల్డింగ్ ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు

**డోన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మరియు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ సంయుక్తంగా రాయలసీమ ప్రాంతంలోని నిరుద్యోగ యువత కోసం, ఇతర దేశాల్లో వెల్డింగ్, నిర్మాణరంగం నందు ఉద్యోగ అవకాశాల మీద అవగాహన సదస్సును ఈనెల 12వ తేది గురువారం పులివెందులలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ నందు వెల్డింగ్, నిర్మాణ రంగం నందు విదేశాల్లో శిక్షణ ఇచ్చే సాఫ్కో ఇండస్ట్రియల్ ట్రైనింగ్, ఆసెస్మెంట్ వారి ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కడప జిల్లా నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.రాకేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి 10వ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంజనీరింగ్ చదివి, 19 సంవత్సరాల వయస్సు నుండి 45 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు హాజరు అయ్యి సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు నాక్ బిల్డింగ్, పులివెందుల నందు లేదా 9000517637, 9701271158 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## నిరుద్యోగ సమస్యపై చర్చించాలి



మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ నాయకులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ సమస్యపై చర్చించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం ఐవైఎఫ్ రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర అధ్యక్షులు నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఎన్నికల హామీ మేరకు తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలన్నారు. ఎన్నికల సమయంలో వాలంటీర్లకు ఇచ్చిన హామీ మేరకు న్యాయం చేయాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వచ్చిన పెట్టుబడులు, తద్వారా నిరుద్యోగ యువతకు కలిగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శులు బిషన్న, రాజీవ్, వాలంటరీ అసోసియేషన్ నాయకులు మహబూబ్ బాషా, ఏఐవైఎఫ్ నగర నాయకులు శ్రీకాంత్, చిన్న, చంటి అఖిల్, కళాకారు, భద్రకుమార్, రసూల్, వీరయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో వైకుంఠం జ్యోతి

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి సారథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఆలూరులో 87మంది లబ్దిదారులకు రూ. 49,14,467 ఆర్థిక సహాయం ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి లబ్దిదారుడిని వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, కార్యకర్తలే నా బలం... ప్రజలకష్టమే నా కష్టమని.. మీ వెన్నంటి ఉండి ఆదుకుంటామ న్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు కొండంత అండగా నిలిచిన కూటమి ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ వెంకటేశ్వర్లు, ఆస్పరి మండల మాజీ ఎంపిపి కృష్ణయాదవ్, టీడీపీ ఆరు మండలాల కన్వీనర్లు గోవిందప్ప, విజయ్ కుమార్, శ్రీనివాసులు, తిప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్



హజ్ యాత్రికులకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని నేషనల్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలోఓ సోమవారం 2026 హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక వైద్య పరీక్షలు, వ్యాక్సినేషన్ క్యాంప్ నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో సొసైటీ జిల్లా అధ్యక్షులు నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇంతియాజ్ అహమ్మద్ అధ్యక్షతన నిర్వహించారు. నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ హాజరై యాత్రికులకు వ్యాక్సినేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ హజ్ యాత్ర అనేది జీవితంలో ఒక పవిత్రమైన ఘట్టమని యాత్రికులు సౌదీ అరేబియాలో అత్యంత క్రమశిక్షణతో, ఆరోగ్యంగా యాత్రను పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. డాక్టర్ ఇంతియాజ్ అహమ్మద్ మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లే అతిథులకు సేవ చేయడం తమ విద్యాసంస్థలకు, హజ్ సొసైటీకి దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఈక్యాంప్ విజయవంతం కావడానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపీ రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీఖాన్, హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షేక్ మహ్మద్‌లు పాల్గొన్నారు.

## గ్రూపు ఉద్యోగికి సన్మానం


నాగేంద్రబాబును సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని ఎల్‌ఎం కాంపౌండ్‌కు చెందిన నాగేంద్రబాబు అనే గ్రూపు-2 ఉద్యోగిగా ఎంపికైన సందర్భంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ పట్టుదలతో గ్రూపు-2లో ఉద్యోగం సాధించడం గర్వకారణమని అన్నారు. ఇలాంటి వారిని నిరుద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి దండు మధుబాబు, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, పుల్లారెడ్డి, రఘు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల

**డోన్, మేజర్‌న్యూస్‌:** శ్రీశైల పుణ్యక్షేత్రానికి పాదయాత్రగా వెళ్ళే శివ మాలదారులు, భక్తుల కోసం సోమవారం కర్నూలు నగర సమీపంలోని శ్రీవెంకాయపల్లె ఎల్లమ్మ దేవాలయం వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి

## శాంతిభద్రతలకు ఏ లోటు తలెత్తనివ్వం

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని శ్రీకామేశ్వరి సహిత బ్రహ్మగుండం క్షేత్రానికి తరలివచ్చే టువంటి భక్తుల శాంతిభద్రతలకు ఏ లోటు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్దుర్తి సిఐ యుగంధర్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం బ్రహ్మగుండం క్షేత్రాన్ని ఆలయ ఈఓ, వెల్దుర్తి ఎస్సై ఎం.నరేష్‌లతో కలిసి క్షేత్రంలోని ఏర్పాట్లను సిఐ యుగంధర్ పరిశీలించారు. అనంతరం సిఐ యుగంధర్ మాట్లాడుతూ స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తుల శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ఆలయంలో క్యూలైన్‌లు, కోనేరు దగ్గర ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.



ఆలయ ఈఓ, పురోహితులతో మాట్లాడుతున్న సిఐ యుగంధర్

## వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులతో నిర్వహించిన కీలక సమీక్ష సమావేశంలో మండల అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. జీఎస్డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర-2047విజన్ లక్ష్యాల అమలుపై సిఎం సమగ్రంగా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు తహశీల్దార్ కార్యాలయం నుంచి తహశీల్దార్ విద్యాసాగర్, ఎంపిడిఓ కార్యాలయం నుండి ఎంపిడిఓ నాగఅనసూయలు హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై సిఎం కీలక దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సిఎం సూచించినట్లు తెలిపారు. సమావేశంలో పరిపాలనాధికారి వెంకటరమణయ్య, శాంతయ్య, ఏపీఎం వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి అధికారులకు పదోన్నతి అలంకరణోత్సవం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఎన్‌సిసి బెటాలియన్ కార్యాలయంలో పదోన్నతి పొందిన అధికారులకు ర్యాంక్ అలంకరణ వేడుక సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. బెటాలియన్ కార్య నిర్వహణాధికారి శశికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై పదోన్నతి పొందిన వారి భుజాలపై నూతన ర్యాంక్ నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శశికుమార్ మాట్లాడుతూ పదోన్నతి అనేది కేవలం గౌరవం మాత్రమే కాదని, అది అదనపు బాధ్యతలను కూడా వెంట తెస్తుందని పేర్కొన్నారు. నిరంతరం అంకితభావంతో పనిచేసే అధికారులకు తగిన గుర్తింపు లభిస్తుందని, ఇదే ఉత్సాహంతో సేవ చేయాలని ఆకాంక్షించారు. పదోన్నతి పొందిన అధికారులు మాట్లాడుతూ ఈ గుర్తింపు తమపై మరింత బాధ్యతను పెంచిందని, ఉన్నతాధికారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విధి నిర్వహణలో మెరుగైన ఫలితాలు సాధిస్తామని తెలిపారు. 28వ బెటాలియన్ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొని అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



ఎన్‌సిసి అధికారులకు అలంకరణ చేస్తున్న దృశ్యం

# లారీ, బస్ డ్రైవర్లకు వైద్య పరీక్షలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాయల సీమ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యం లో రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా మేకింగ్ ది డిఫరెన్స్ ఎన్జీఓ సహకారంతో నంద్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రాంగణంలో లారీ డ్రైవర్స్, బస్ డ్రైవర్లు క్లీనర్లకు రెండు రోజుల పాటు ఉచిత ఆరో గ్య, కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈశిబిరాన్ని అదనపు ఎస్పీ జావళి, ప్రాజెక్టు హెడ్ మదన్‌మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ డ్రైవర్ల ఆరోగ్యం రోడ్డు భద్రతకు కీలకమని పేర్కొన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలను డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. శిబిరంలో సుమారు 200మంది డ్రైవర్లకు సాధారణ ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించారు. మదన్‌మోహన్ మాట్లాడుతూ కర్నూలు నుంచి కడప వరకు ఉన్న హైవే మార్గంలో రెండు రెస్ట్ ఏరియాలు, నాలుగు ట్రక్ లే బైలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



శిబిరాన్ని ప్రారంభిస్తున్న అదనపు ఎస్పీ జావళి

డ్రైవర్లు అలసటగా అనిపించినప్పుడు నిలిపి విశ్రాం తి తీసుకోవాలని సూచించారు ట్రక్ లే బై లొకేషన్లకు సంబంధించిన క్యూ ఆర్ కోడ్ కరపత్రాలను ముద్రించి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

## జాతీయ ఉపాధి హామి పథకం పేరు మార్చకూడదు



ఎపిఒకు వినతీపత్రం అందిస్తున్న దృశ్యం

**అవుకు, మేజర్‌న్యూస్‌:** జాతీయ ఉపాధి హామి పథకం మహాత్మా గాంధీజి పేరు మీద యధావిధిగా కొనసాగించాలని అవుకు ఎపిఒకు వినతీపత్రం సమర్పించడం జరిగింది. ఉపాధి కూలీలకు నష్టము కలిగించేటువంటి కొత్త చట్టం వికసిత్ భారత్ జిరామ్‌జి బిల్లును ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వంపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం వ్యతిరేకించాలని అలాగే ఉపాధి హామి పనిదినాలు 200 రోజులకు పెంచాలని కూలీలకు రోజుకు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వంపై 40శాతం భారాన్ని వేయనున్న కేంద్ర ప్రభుత్వం తక్షణమే రెండు లక్షల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎపిఒ ఆఫీసు నందు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి అందె రమేష్, ఏ మద్దిలేటి, రామాంజనేయులు, రజాక్ బాష, పెద్దరాజు , రాముడు, చిన్న రాజు, బాలకృష్ణ, చెన్నమ్మ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను గడువులోగా పూర్తి చేయాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమా మహేశ్వరి, అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఇంకా 278 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా రెవెన్యూ అధికారికి అర్జీలు సమర్పించారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 164 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే అవకాశం ఉందన్నారు.



అర్జీలను స్వీకరిస్తున్న డీఆర్వో రామునాయక్

## 16నుండి అధ్యాపకులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ : రాయలసీమ యూనివర్సిటీ క్లస్టర్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 21వరకు అధ్యాపకులకు క్వాంటం టెక్నాలజీలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్‌యు విసీ క్లస్టర్ యూనివర్సిటీ ఇంచార్జ్ వీసీ ఆచార్య వి వెంకట బసవరావు పేర్కొన్నారు. సోమవారం తన చాంబర్‌లో నైపుణ్యాభివృద్ధి శిక్షణకు సంబంధించిన ప్రత్యేక సంచికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య వి వెంకట బసవరావు మాట్లాడుతూ అధ్యాపకులకు ఈ శిక్షణ కార్యక్రమాలు ఒక వరంలా ఉపయోగపడుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న అధ్యాపకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టెక్నాలజీలో నిపుణులైన వారు శిక్షణలో బోధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.జి శ్రీనివాస్, ఆర్‌యు రిజిస్ట్రార్ బి విజయ్ కుమార్ నాయుడు, ఆర్‌యు కార్య నిర్వాహకులుగా రెక్టార్ నాయక్, డా. సుందరానంద్, ఆచార్య సివి కృష్ణారెడ్డి, డా. వై రఘునాథ్ రెడ్డి, డా. నాగరాజ్ శెట్టి, డా. మహమ్మద్ వాహిజ్, డా. పద్మావతి, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ పేరును దేశ ప్రజల నుండి దూరం చేస్తున్న బిజెపి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** బిజెపి ప్రభుత్వం మహాత్మగాంధీ పేరును దేశ ప్రజల నుండి దూరం చేయాలనే ఉద్దేశ్యంతోనే మహాత్మ గాం ధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి విబిజి రామ్‌జి అనే కొత్త పేరు పెట్టారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు క్రాంతినాయుడు, మాజీ ఎమ్మెల్సీ, ఏఐసిసి సభ్యులు సుధా కర్, పట్టణ అధ్యక్షులు షేక్ జిలాని బాషలు అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి చేపట్టిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర విజయవంతం కావాలని సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి కర్నూలు జిల్లా పర్యవేక్షణ కమిటీ పర్యటన వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 17న జరిగే ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర విజయవంతం కోసం కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా పర్యటన చేపట్టిందన్నారు. కొత్త పథకం ద్వారా ఉపాధి హామీ కూలీలకు అన్యాయం జరుగుతుందని, ఈ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, ప్రజలు, ఉపాధి కూలీలతో మాట్లాడి వారికి వివరించి వారిలో అవగాహన తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ ఖాద్రి బాషా, బజారన్న, బతుకన్న, మహేంద్ర నాయుడు, షేక్ ఖాజా హుస్సేన్, సాంబశివుడు, లాజరస్, రేపల్లె ప్రతాప్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.




కరపత్రాలు విడుదల చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## వైట్ బోర్డు వాహనాల దందాపై రవాణా శాఖ నిర్లక్ష్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరంలో వైట్ బోర్డు వాహనాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంలో రవాణా శాఖ అధికారులు విఫలమయ్యారని నిరసిస్తూ సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు 100మంది ఎల్లో బోర్డు టాక్సీ డ్రైవర్లు సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఉన్న గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యులు మాట్లాడుతూ కర్నూలు నుండి హైదరాబాద్, అనంతపురం, బెంగళూరు వంటి దూర ప్రాంతాలకు వైట్ బోర్డు వాహనాల్లో నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణికులను తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజానికి బాడుగలకు అనుమతులు ఉన్నా ఎల్లో బోర్డు వాహనదారులు పన్నులు చెల్లించి, నిబంధనలు పాటిస్తున్నప్పటికీ, వైట్‌బోర్డు వాహనాల వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని, తమ జీవితాలు నాశనమవుతున్నాయని వాపోయారు. అక్రమ రవాణాను ప్రశ్నిస్తే సదరు వ్యక్తులు దాడులు, దౌర్జన్యాలకు దిగుతున్నారని, పలుమార్లు గొడవలు కూడా జరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. కళ్ల ముందే నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నా ఆర్టీఓ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని, వారి నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణమని మండిపడ్డారు. గతంలో నవంబరు 10న ప్రజా దర్బార్‌లో ఫిర్యాదు చేసినా, అధికారులు, సమావేశాలు నిర్వహించి హామీలు ఇచ్చినా క్షేత్రస్థాయిలో మార్పు రాలేదని తెలిపారు. సమస్యను పరిష్కరించకపోతే ఈ నెల 9వ తేదీ లోపు ఆత్మహత్య చేసుకుంటామని అసోసియేషన్ బాధ్యులు అన్వర్ బాషా గతంలోనే లేఖ ద్వారా హెచ్చరించిన నేపథ్యంలో, అధికారుల తీరును నిరసిస్తూ ఈ ఆందోళన కార్మికులు చేపట్టారు.




దర్నా చేస్తున్న ఎల్లో బోర్డు డ్రైవర్లు

### తృప్తి క్యాంటీన్‌లో....

# నాణ్యత భేష్



తృప్తి క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న
జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కార్తీక్,

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సోమవారం మంత్రులు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశం అనంతరం భోజన విరామ సమయంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, జిల్లా అధికారులు, ప్రజలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కలెక్టరేట్ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తృప్తి క్యాంటీన్‌లో భోజనం చేసిన కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు అక్కడ అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, వంట విధానం, ధరలు తదితర అంశాలపై సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. నాణ్యత భేష్‌గా ఉందని అభినందించారు. సామాన్య ప్రజలకు తక్కువ ధరకు పరిశుభ్రమైన పోషకాహారంతో కూడిన భోజనం అందించాలనే లక్ష్యంతో తృప్తి క్యాంటీన్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

# కలియుగ దైవంతో ఆటలొద్దు !

- సీఎం చంద్రబాబు ఆరోపణలన్నీ అవాస్తవాలు
- ఎన్‌డిడిబి, ఎన్‌డిఆర్‌ఐ వంటి సంస్థలపై సిఎం ఎదురుదాడి చేయడం సిగ్గుచేటు
- కోట్లాది మంది భక్తులకు సిఎం బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి
- పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కంగాటి శ్రీదేవమ్మ

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** కలియుగ ప్రత్యక్ష దైవం, ఏడుకొండల స్వామి శ్రీవేంకటేశ్వరస్వామివారి లడ్డులో వైయస్ ఆర్‌సిపి హయాంలో జంతువుల కొవ్వు కలిసిందంటూ సిఎం చంద్రబాబునాయుడు చేసిన ఆరోపణలన్నీ అవాస్తవాలని, కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామితో ఆటలొద్దని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ హెచ్చరించారు. మండల కేంద్రమైన వెల్దుర్తి వైయస్ ఆర్‌సిపి కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ కలియుగ దైవం, కోట్లాది భక్తుల మనోభావాలను దెబ్బతీసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే ప్రజానీకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు, పందికొవ్వు కలిసిందని సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్‌లు తప్పుడు ఆరోపణలు, దుర్మార్గపు ఆలోచనలను మానుకోవాలని విమర్శించారు. రాజకీయాల కోసం దేవుడిని వాడుకునే దుర్మార్గపు ఆలోచనలతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తున్నారని విమర్శించారు. లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు గాని, పంది కొవ్వు లేదని దేశంలోని ప్రతిష్టాత్మక సంస్థలైన ఎన్‌డిఆర్ఎల్, ఎన్‌డిడిబి ల్యాబు లు స్పష్టంగా నిర్ధారించినప్పటికీ, ప్రజలను తప్పుదారి పట్టించేందుకు కూటమి ప్రభుత్వం నానా ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబు సుప్రీంకోర్టు ఆదేశాలతో జరిగిన దర్యాప్తుపై, ఎన్‌డిడిబి, ఎన్‌డిఆర్‌ఐ వంటి సంస్థలపై దాడులు చేయడమే కాకుండా ఈ అంశాన్ని ప్రశ్నిస్తున్న వైయస్‌ఆర్‌సిపి నాయకులపై దాడులు చేయడం, వారి ఇళ్ళను తగలబెట్టడం దుర్మార్గపు రాజకీయానికి నిదర్శనమన్నారు. తిరుమల లడ్డూ కేవలం ప్రసాదం మాత్రమే కాదని, అది కోట్లాది మంది భక్తుల భావోద్వేగాలతో ముడిపడి ఉన్న పవిత్రమైన ప్రసాదమని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ సోదర, సోదరీలందరికీ సిఎం చంద్రబాబు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర కమిటి నాయకులు కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, జిల్లా కమిటి నాయకులు దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి, వెల్దుర్తి మండల వైయస్‌ఆర్‌సిపి కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, జడ్పిటిసి దాదిపోగు సుంకన్న, సర్పంచ్‌లు వెంకటేశ్వరరెడ్డి, కోటిరెడ్డి, పత్తికొండ నియోజకవర్గం అనుబంధ సంఘాల అధ్యక్షులు నర్సింగ్ అశోక కుమార్‌రెడ్డి, గట్టు ఆరీఫ్, రత్నపల్లి రమణారెడ్డి, బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, నర్సాపురం కృష్ణారెడ్డి, విక్రమ్‌సింహారెడ్డి, చక్రపాణిరెడ్డి, బుక్కాపురం శంకర్‌రెడ్డి, లింగం రామయ్య, కృష్ణాపురం ఎల్లస్వామి, మాజీ ఎంపిటిసి సుంకిరెడ్డి, కేశవ్, సీతారామయ్య, శేఖర్, డీలర్ శ్రీనివాసులు, రంగన్న, కమలాకర్, వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీ కొన్న ఆర్టీసి బస్సు.. వ్యక్తి మృతి

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండల పరిధిలోని బన్నూరు గ్రామ సమీపంలో బిడ్జి వద్ద ఎన్‌హెచ్ 340సి రోడ్డు దాటుతున్న బైక్‌ను ఢీ కొన్న సంఘటన జూపాడుబంగ్లా మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని పోతులపాడు మజార గ్రామమైన చాబోలు గ్రామానికి చెందిన పసుపుల లింగస్వామి, సుబ్బరాయుడులు నందికొట్కూరు పట్టణంలో సోమవారం జరిగే పశువుల సంతలో మేక కొనడానికి బయలుదేరారు. బన్నూరు గ్రామ సమీపంలో ఎన్‌హెచ్ 340సి క్రాస్ రోడ్డు వద్ద బైక్‌పై రోడ్డు క్రాస్ చేస్తున్న బైక్‌ను కర్నూలు నుండి నందికొట్కూరు మీదు ఆత్మకూరు వైపు వెళ్తుతున్న కర్నూలు డిపోకు చెందిన బస్సు నెం ఏపి21జెడ్0706 గల బస్సు రోడ్డు క్రాస్ చేస్తున్న బైక్‌ను ఢీ కొట్టింది. బైక్‌పై ఉన్న లింగస్వామి, సుబ్బరాయుడులు ఎగిరిపడి రక్తగాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. వారిని అంబులెన్స్‌లో కర్నూలు పట్టణానికి చికిత్స నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు. కర్నూలు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో సుబ్బరాయుడు (61) చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు చాబోలు గ్రామస్తులు తెలిపారు. సుబ్బరాయుడు కుక్కలరామాపురం వ్యక్తి అని చాబోలు గ్రామంలో మేకలు మేపుకొని జీవనం సాగించే వాడని ఆయనకు ఇలా జరగడం దురదృష్టకరమన్నారు.

## యువకుడు ఆత్మహత్య

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** మనస్థాపానికి గురై యువకడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగోడులో జరిగింది. భార్య పిలిస్తే ఊరికి రాలేదని తాగిన మత్తులో ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వెలుగోడు పట్టణంలో నీరుకట్టు వీధిలో కందుకూరి శివయ్య కుమారుడు కందూకురి సుమంత్ (25) పాలిస్‌కట్టింగ్ చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. 9నెలల క్రితం కోడుమూరు మండలం ఎర్రపాలెం చెందిన అమ్మాయితో వివాహం జరిగింది. తన బంధువు శివమాల వేశాడని ఇరుమూడి కట్టుకొని పోతున్నందువల్లన భార్యను ఊరికి రమ్మని పిలిచాడు. రాలేదనే మనస్థాపం చెంది తాగిన మత్తులో ఉరి వేసుకొని మృతి చెందినట్లు ఎఎస్ఐ ఉశేన్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండల పరిధిలోని బన్నూరు గ్రామంలో సంజన్న అనే వ్యక్తి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక వైసీపీ నాయకులు సంజన్న భౌతికాయానికి నివాళ్లు అర్పించారు. అనంతరం వైసీపీ నాయకులు నూనెపల్లె ఎల్లారెడ్డి, బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆదేశాల మేరకు మృతుని కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆ మొత్తాన్ని గ్రామంలోని వైసీపీ నాయకుల ద్వారా మృతుని కుటుంబానికి అందేలా ఎల్లారెడ్డి చేశారు. ఎల్లప్పుడు బైరెడ్డి సిద్దార్థరెడ్డి యువసేన ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూనెపల్లె నాగిరెడ్డి , రమణారెడ్డి, తెలుగు సాంబ, అంజి, రాజేష్, శ్రీను, బాలు, వడ్డె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి చర్యలు

**– కమీషనర్ పి విశ్వనాథ్**



మాట్లాడుతున్న కమీషనర్ విశ్వనాథ్

**కర్నూలు (కేఎంసీ), మేజర్‌న్యూస్ ః** నగరపాలక సంస్థ పరిపాలనలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం వెంకటరమణ కాలనీలోని నగరపాలక కార్యాలయంలో ఇంజనీరింగ్, ప్రజారోగ్య అకౌంట్స్ విభాగాల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న గుత్తేదారుల బిల్లుల నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, సకాలంలో మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం అవసరమైన ప్రత్యేకంగా తాత్కాలిక సిబ్బందిని నియమించుకోవాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ మార్గదర్శకాల ప్రకారం అమలు చేయాల్సిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంపొందించే గోడచిత్రాలు, సుందరీకరణ పనులు, భవన నిర్మాణ వ్యర్థాల సమర్థ నిర్వహణ తదితర కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డా. నాగ ప్రసాద్, కార్యదర్శి నాగరాజు, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డిఈఈలు కృష్ణలత, నరేష్, మంజూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రతి సోమవారం జరిగే పీజీఆర్ఎస్‌లో కొన్ని వినతిపత్రాలను బీజేపీ జనతా వారధిలో భాగంగా డీఆర్వో రామునాయక్‌కు బీజేపీ నాయకులు అందజేశారు. చెరువుకట్ట వద్ద మహానందికి వెళ్లే దారి శ్రీశైలంకు వెళ్లే దారి కిలో మీటర్ల బోర్డు తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. అలాగే భూ రీసర్వేలను నిర్వహించాలని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కశెట్టి చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్రనాథ్, నరేష్, అరుణ, వంశీకృష్ణలు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం ప్రజల నిరసన




గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని కాలేజి బైపాస్ రోడ్డులో చెంచు కాలనీ వద్ద 20 రోజులుగా తాగునీరు సక్రమంగా రావడం లేదని గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు ప్రజలు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. జలజీవన్ మిషన్ కింద కొత్త పైపులైన్ వేస్తున్నారు. పాతపైపులైన్ ద్వారా నీరు సక్రమంగా అందుతుండేవి. కొత్త పైపులైన్ ద్వారా ప్రతి ఇంటికి కొళాయి అంటూ కొత్తవి కనెక్షన్లు ఇచ్చారు. పథకం ప్రారంభం కాకముందే కొళాయి కనెక్షన్లు ఇవ్వడం వల్ల అందరికి నీళ్ళు చాలడం లేదని దీంతో ఈ పరిస్థితి వచ్చిందని సర్పంచ్ జైపాల్ తెలిపారు. నీటికొరత ఇబ్బంది ఉండడం వల్ల నీటి ట్యాంకర్ పంపించి నీళ్లు సరఫరా చేస్తానని తెలిపారు.